మీలో ఒకడిని.. మీతోనే ఉంటా..


జనప్రియ టౌన్‌షిప్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి


చిలుకానగర్‌లో వివిధ పార్టీల నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ కుమ్మరి కుంటలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్నాటి కిష్టయ్య, బీజేపీ సీనియర్ నేత భాను తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పరమేశ్వర్‌రెడ్డి ఆహ్వానించారు.

గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మద్దతు

అనంతరం ఉప్పల్ డివిజన్ సూర్యానగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్లతో భేటీ అయ్యి మద్దతు తెలపాల్సిందిగా కోరడంతో వారు హామీ ఇచ్చారు. ఉప్పల్‌వాసిగా మీలో ఒకడిగా ఉంటా.. మీతోనే ఉంటా.. ఆదరించాలని కోరారు.

గెలిపించండి.. అభివృద్ధికి కృషిచేస్తా

మల్లాపూర్: హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే అన్ని విధాలా అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ టౌన్‌షిప్, మైప్లర్ పార్క్ అపార్ట్‌మెంట్, కేఎల్‌రెడ్డినగర్, హెచ్‌సీఎల్‌నగర్ కాలనీలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులతో మాట్లాడారు. పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. టౌన్‌షిప్‌లోని అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు నెమలి అనిల్‌కుమార్, పీజీ సుదర్శన్, కప్పెర సాయిగౌడ్, బెల్లం శ్రీను, శ్రీకాంత్‌రెడ్డి, మహేష్ నాయక్, సద్గుణారావు పాల్గొన్నారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తా

కాప్రా: తాను గెలిచిన వెంటనే నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్‌లో ప్రచారం నిర్వహించిన ఆయన గాంధీనగర్‌లో స్థానికులతో సమావేశమయ్యారు. కాలనీలో నెలకొన్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో ఈసారి తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే స్థానికంగా నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి


చిలుకానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి


గాంధీనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ గెలుపు కోసం కృషిచేద్దాం



బోడుప్పల్: కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి అన్నారు. 4వ డివిజన్ ఎస్‌ఐఎస్ కాలనీలో శనివారం బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మితో కలిసి ఆయన గడప గడప కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రోజురోజుకూ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మేడ్చల్ నియోజక వర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఊటుకూరి శారద, కాలనీవాసులు పాల్గొన్నారు.

మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం



బోడుప్పల్: బీఆర్ఎస్ మేడ్చల్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బోడుప్పల్ 19వ డివిజన్ ఇన్‌చార్జి బొమ్మక్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ 9 ఏళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని ఓటెయ్యాలని కోరారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి హలీముద్దిన్, మహిళ అధ్యక్షురాలు కల్పన, ప్రధాన కార్యదర్శి రజని, నాయకులు జి.తిరుపతియాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపన కోసం పోరాడుదాం..


మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

కుషాయిగూడ: సమ సమాజ స్థాపన కోసం విద్యార్థి లోకం నడుం బిగించాలని పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు మంద నవీన్, పోడపంగి నాగరాజు అన్నారు. శనివారం ఈసీఐఎల్‌లోని వసుంధర కళాశాలలో అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించారు. విద్యార్థి నేతలు జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లికి నివాళులర్పించారు. పీడీఎస్‌యూ నాయకులు తీగల శ్యామ్, యశ్వంత్ పాల్గొన్నారు.

అల్వాల్ లయోలలో పట్టభద్రుల దినోత్సవం



అల్వాల్: విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సులేట్ డాక్టర్ నవాబమ్ మీర్ నాసీర్ ఆలీఖాన్ అన్నారు. శనివారం అల్వాల్ లయోల కళాశాలలో ఏర్పాటు చేసిన 8వ పట్టభద్రుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. ఐఏఎస్ దేవసేన, డాక్టర్ ఆశీష్ చౌహాన్, ప్రొ.ఎం.రాములు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.జోజిరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి విద్యార్థి ప్రతిభ



అల్వాల్: ఇటీవల ఎన్‌సీఈఆర్‌టీ నిర్వహించిన వీవీఎం పరీక్షలలో అల్వాల్ త్రివేణి విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థులలో సైన్స్ పరంగా ఉన్న ప్రతిభను కనబర్చేందుకు నిర్వహించిన పరీక్షల్లో 6వ తరగతి చదువుతున్న జీ.లాస్య రాష్ట్రస్థాయిలో ఎంపికైంది. త్రివేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా, సీఆర్‌ఓ వెంకట్‌రావులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

ఇంటింటి ప్రచారంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి


పీర్జాదిగూడలో ఇంటింటి ప్రచారంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ సాయినగర్ కాలనీ, గురు ఎన్‌క్లేవ్‌లలో శనివారం గడప గడపకు కార్యక్రమంలో భాగంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేస్తూ కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి


నేరేడ్‌మెట్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి


కాకూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మర్రి మమత రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ అనంత సరస్వతీనగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఏ వర్గానికీ అన్యాయం జరగకుండా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. దేశంలో విడిపోయిన రాష్ట్రాల్లో ఎన్నో అభివృద్ధి లేక వెనుకబడి ఉన్నాయని, తెలంగాణలో అందుకు భిన్నంగా పది సంవత్సరాలలోనే ఘననీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. కాలనీల అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తానని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించండి

అల్వాల్: మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా శనివారం అల్వాల్‌లో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం కౌకూర్‌లో మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతరెడ్డి ప్రచారం నిర్వహించారు. అల్వాల్‌లో మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

కార్మికులకు అండగా బీఆర్ఎస్

అల్వాల్/గౌతంనగర్: కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం నేరేడ్‌మెట్‌లోని బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమేళం సమావేశానికి మర్రి రాజశేఖర్‌రెడ్డితోపాటు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, టీఆర్ఎస్ కేవీ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులు సమష్టిగా ఉంటూ బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మేముల మారయ్య, జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, బీఆర్‌టీయు వివిధ శాఖల కార్యవర్గ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందని జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం గౌతంనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, అరుణ్‌సింగ్, శ్రీరాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సరస్వతీనగర్ కాలనీలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి


అల్వాల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎబీసి చైర్మన్ నందికంటి శ్రీధర్


కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్‌కు చెప్పతున్న మర్రి మమతరెడ్డి


అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి


గౌతంనగర్‌లో ప్రచారంలో జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు, జితేందర్‌రెడ్డి

మంత్రి మల్లారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతలు



మేడిపల్లి: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి చామకూర మల్లారెడ్డిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు శరన్, కృష్ణ, మధుసూదన్‌రెడ్డి, వేణు, బద్రితో పాటు 20వ డివిజన్ కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జేజీఆర్ ఉన్నత పాఠశాలలో దీపావళి వేడుకలు



బోడుప్పల్: బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో శనివారం దీపావళి వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు బాణసంచా కాలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆనందోత్సవాల మధ్య మిఠాయిలు పంచుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ జె.గంగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోటస్ ల్యాప్ స్కూల్‌లో బొమ్మల కొలువు



బోడుప్పల్: లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం దీపావళి వేడుకల్లో భాగంగా విద్యార్థులు ముత్యాల బొమ్మల కొలువు నిర్వహించారు. పాఠశాల చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగ జరుపుకునేటప్పుడు జాగ్రత్తలు వహించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా..


శుభోదయకాలనీలో బీఎల్ఆర్‌పై పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు


బీఎల్ఆర్‌కు మద్దతుగా ప్రతిజ్ఞ చేస్తున్న చక్రిపురం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు


బీఆర్ఎస్ ప్రచారంలో మంగళహారతులు పడుతున్న మహిళలు


రామంతాపూర్‌లో ప్రచారంలో బీఎల్ఆర్

కుషాయిగూడ: ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించండి ఉప్పల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి డివిజన్ పరిధిలోని శుభోదయనగర్, సోనీయాగాంధీనగర్ ఫేస్-1, 2, 3, గాంధీనగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు బీఎల్ఆర్‌కు జననీరాజనంతో మంగళహారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో పాటు 9 సంవత్సరాలుగా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఎల్ఆర్ మాట్లాడుతూ పదవులు లేకున్నా ఆపదలో ఉన్న పేదలకు ఆపన్నహస్తం అందిస్తున్న విషయం తెలియంది కాదన్నారు.

ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా..

కేవలం పేదలకు సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, కనకరాజుగౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఎల్ఆర్‌కు చక్రిపురం అసోసియేషన్ మద్దతు

చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు. కాలనీవాసులమంతా ముకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తామంటూ బీఎల్ఆర్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. నేమూరి మహేష్‌గౌడ్, రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీలో ఇంటింటి ప్రచారం..

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో హెచ్‌బీకాలనీ-2లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భాగ్యమ్మ, గుమ్మడి జంపాల్‌రెడ్డి, బాలరాజు, పూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి వివాహ వార్షికోత్సవం



హబ్సిగూడ: ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, హబ్సిగూడ మాజీ కార్పొరేటర్ బేతి స్వప్నరెడ్డిల వివాహ వార్షికోత్సవాన్ని శనివారం హబ్సిగూడలో వేడుకగా నిర్వహించారు.